
# పదచదరంగం

**కూర్పు : సుశ్రీ.**



## ఆధారములు

**అడ్డం:**

1. వీరు కాదండి. ఆంగ్లంలో యుద్ధమే! (2)

3. 'ఈ రోగం కలవారికి లోకమంతా పచ్చన' అని సామెత. (5)

7. పూర్ణానుస్వారముతో ముగిసే నాగలి, ఓ పాత తరం సినీ నటి. (2)

8. పొలము ఇది కోల్పోతే, ఎరువు అవసరం. (3)

9. కదపడానికి సాధ్యము కానిది, కొండ. (3)

11. పొలము దున్నడానికి ఉపయోగపడేది. తుది అక్షరం మాయమైతే మిగిలేది సగమే! (3)

12. నుదురు, తిలక ధారణ చేసే ప్రదేశము. (4)

15. నగరజీవనానికి సంబంధించినది, 'హరప్పా -----', 'సింధు-----', 'మెసపుటేమియా -----' మొదలైనవి ఒకప్పటి జీవన విధానం గురించి తెలియజేసేవి. చివర 'త' మాయం. ఓ రకం గడ్డి ఇందులో భాగం. (4)

16. పూర్ణంతో పాటు వత్తుకూడా పోయిన 'ధనం'. (2)

17. మనసు, ఆత్రేయ గారు 'దీని మీద దీన్నే పెట్టి సొదలన్నీ ఇనుకో' అన్నారు కదా! (2)

18. ఇది ఒక తెగ లేదా కులము, --- దొరలుగా ఈ తెగవారు పురాణములలోనూ కనబడతారు. అస్తవ్యస్తంగా (3)

19. చలి బాగా ఎక్కువగా ఉంటే, '---'లు కొరికే చలి అనడం పరిపాటి. కుడి ఎడమైంది. (3)

21. జీతము, కూలి. (4)

22. అందమైనది. మొదటి రెండు అక్షరాలతో 'య' వత్తు లేకపోతే సాక్షాత్తూ లక్ష్మి. (3)

23. విషయము చెప్పి, ఔనా? అని అడగే విధానం. కుడి నుండి ఎడమకి చదివితే 'చిన్న కుండ' అని అర్థం. (2)

**నిలువు:**

1. కారైనా, బస్సైనా, సైకిలైనా ఏదైనా ----. మోసుకు పోయేది అని అర్థం. ~~ఉదాహరణకు ఇనుము మంచి ఉష్ణ----~~. (4)

2. ఓడను ఆపడానికి 'ఇది' వెయ్యాలి. అస్తవ్యస్తంగా. (3)

3. ప్రభుత్వం బడ్జెట్ ప్రతిపాదన సమయంలో ప్రజలపై మోపే ఒక భారం, సుంకము. మన నోటిలో ఒక భాగం. (2)

4. చెరువు. '8' అడ్డంతో ముగుస్తుంది. (4)

5. పల్లం కాదు. (3)


6. 'పొర్లు దండము' లో 2, 5 అక్షరములు. (2)

10. అతిగా పొగిడేస్తూ ఉంటే 'ఈ' చెట్టు ఎక్కించవద్దని అనడం సర్వసాధారణం. 'ఈ' చెట్టు కాడలు విటమిన్ 'ఎ' ని అందిస్తాయి. (3)

11. వాడని వస్తువులను 'ఇది' ఎక్కించేవారు పూర్వం. చాలా కాలంగా వాడని పుస్తకాలని, వస్తువులని 'ఇది' ఎక్కించారని అనడం ఆనవాయితీగా మిగిలింది. (3)
13. మత్స్యములను పట్టే జాతి లేదా తెగ. మొదటి అక్షరం చివరికి చేరింది. (3)
14. కార్చిచ్చు, అడవిలో చెలరేగే మంటలు. మొదటి అక్షరము చివరకు చేరింది. (5)
15. స్వరము, కంఠధ్వని. (3)
16. పంచతంత్ర కథలలో ----, కరటకులు రెండు పాత్రలు. (4)
17. వినాయకుని వాహనము, కాస్త తడబడింది. (3)
18. వ్యథ, విచారము, బాధ, దు:ఖము. (2)
20. చేపను పట్టడానికి 'ఇది' వేస్తారు. ఎక్కువ లాభం పొందడానికి చిన్న ఆశ చూపడాన్ని 'ఇది' చూపడమని అంటారు. (2)
21. వేప. "తినగ తినగ 'ఇది' తియ్యనుండు" అన్నాడు కదండి మన వేమన. (2)

సమాధానములు పంపుటకు ఆఖరు తేదీ మార్చి15. మీ సమాధానములను క్రింది చిరునామాకు ఉత్తరము ద్వారాగాని, **e-mail** ద్వారాగాని పంపవచ్చు.

Mailing Address: **Editor, Sanghamitra, 12450 Lyric Ct., Saint Louis, MO 63146. e-mail : susri@sanghamitra.org**



ఓ షావుకారు కుండపోతగా కురుస్తున్న వానలో దుకాణానికి వెళ్తున్నాడు.
అది గమనించిన ఇద్దరు వ్యక్తుల సంభాషణ.

**మొదటి వ్యక్తి** : ఈ వరదలో షావుకారు దుకాణానికి ఎందుకు పోతున్నాడంటావ్?
**రెండవ వ్యక్తి** : ఏ లాభం లేనిదే షావుకారు వరదలో ఎందుకు 'కొట్టుకు'పోతాడు? ఏదో ఉండే ఉంటుంది.

(కొట్టు అనేది దుకాణానికి పర్యాయ పదం)

***** ***** *****

ఇద్దరు కవుల వ్యంగ్య భాషణం:
"ఏం బావగారు నీళ్ళాడుతున్నారా?" మొదటి కవి.
"ఓ మరిదిగారా! మీరు కంటున్నారా?" రెండవ కవి.

(నీళ్ళాడు అంటే స్నానం లేదా ప్రసవానంతరం మొదటిసారి చేసే స్నానం. కంటున్నారా అంటే చూస్తున్నారా లేదా ప్రసవిస్తున్నారా అని అర్థం.)